# ది అపార్ట్‌మెంట్

## మల్లాది వెంకట కృష్ణమూర్తి

కాలింగ్‌బెల్ విని శ్రీదేవి తలుపు తెరచి చూసింది. ఎదురుగా నిలబడ్డ తన పినతండ్రిని చూసి ఆశ్చర్యంతో కూడిన ఆనందంతో అడిగింది.

"ఎప్పుడు రాక ?"

"కృష్ణా ఎక్స్‌ప్రెస్‌లో ఇప్పుడే వస్తున్నాను" భీమేశ్వరరావు సమాధానం చెప్పాడు.

"రండి"

శ్రీదేవి ఆయన చేతిలోని సూట్‌కేస్‌ని అందుకుని పక్కకి తప్పుకుంది. పిల్లలచేత హోమ్ వర్క్ చేయిస్తున్న శ్రీదేవి భర్త నరేష్ ఆయన్ని చూసి లేచి దగ్గరకి వచ్చాడు.

"ఉత్తరం రాస్తే స్టేషన్‌కి వచ్చేవాణ్నిగా" చెప్పాడు.

మళ్ళీ కాలింగ్‌బెల్ మోగింది. నరేష్ తలుపు తెరిచాడు. టెలిగ్రాఫ్ డిపార్ట్‌మెంట్ మనిషి అందించిన టెలిగ్రాం అందుకుని సంతకం చేశాడు దాన్ని విప్పి చదివి చెప్పాడు.

"దిస్ ఈజ్ ఇండియా"

"నే వస్తున్నట్లు మొన్న పంపిన టెలిగ్రామేనా ?" నవ్వి అడిగాడు భీమేశ్వరరావు.

ఆయన స్నానం చేశాక భోజనం వడ్డించింది శ్రీదేవి. పిల్లలిద్దరూ ఆయన పక్కన కూర్చుని ఆయన తెచ్చిన క్రీమ్ బిస్కట్లు తినసాగారు.

"వచ్చే నెలలో రిటైరై పోతున్నాను. ప్రావిడెంట్ ఫండ్, గ్రాట్యుయిటీ మొదలయినవన్నీ కలిపి వచ్చే డబ్బుతో హైదరాబాద్‌లో మంచి అపార్ట్‌మెంట్ కొందామనే ఆలోచన వుంది. వాటి గురించి ఎంక్వయిరీ చేద్దామని వచ్చాను" చెప్పాడు భీమేశ్వరరావు.

"అపార్ట్‌మెంట్ ఎందుకండీ ? హాయిగా స్థలం కొనుక్కుని ఇల్లు కట్టుకోవచ్చుగా ?" సలహా ఇచ్చాడు నరేష్.

"ఆ బాదరబందీ పడటం ఈ వయసులో నాకు చేతకాదు. లేండ్‌సీలింగ్, మునిసిపల్ కార్పొరేషన్, సిమెంట్ కోటా కోసం తహసిల్ ఆఫీసులో లంచాలిచ్చి పదిసార్లు వాళ్ళ చుట్టూ తిరిగితేకాని పనులుకావు... ఇల్లు కట్టడం అంటే ఈ దేశంలో, ముఖ్యంగా మన రాష్ట్రంలో అది సవ్యంగా పూర్తయ్యేదాకా మెంటల్ టెన్షన్ అనుభవించడమే"

శ్రీదేవి, నరేష్ ఒకరి వంక మరొకరు చూసుకున్నారు.

"చిన తాతయ్యా. నేను క్లాస్‌లో సెకండ్ రేంక్ వచ్చాను. ఫస్ట్‌రేంకేమో యం. ఎన్. దేవికిచ్చారు" శ్రీదేవి ఏడేళ్ళ కొడుకు చెప్పాడు.

"ఫస్టు రేంక్ ఎందుకు రాలేదురా నాన్నా ?" అడిగాడు భీమేశ్వరరావు.

"మరేమో, యం. ఎన్. దేవి ఇంట్లో వాళ్ళ హెడ్‌మిస్ట్రెస్ అద్దెకుంటోంది. అందుకనిరాలేదు" జవాబు చెప్పింది అతని అయిదేళ్ళ చెల్లెలు.

**లిఫ్ట్ తలుపుమీద 'అవుటాఫ్ ఆర్డర్' అనే బోర్డు అతికించి వుంది. భీమేశ్వరరావు మేడ మెట్లెక్కసాగాడు. మూడంతస్థులు ఎక్కేసరికి ఆయాసం. కాసేపు విశ్రాంతి తీసుకుని మళ్ళీఎక్కాడు. మరో రెండతస్థులు....ఆయాసం**

నిజమేనా అన్నట్లు నవ్వుతూ చూసాడు భీమేశ్వరరావు. పెద్దవాళ్ళిద్దరూ బదులుగా నవ్వారు

బాల్కనీలో కూర్చుని సిగరెట్ వెలిగించాడు భీమేశ్వరరావు. ఏడో అంతస్థులోంచి క్రిందకి చూస్తూంటే, చిక్కటి చీకటి ఆ చీకట్లో వెలిగే దీపాలు. వాహనాలకున్న దీపాలు మాత్రం కదులుతూ కనిపిస్తున్నాయి. టేంక్‌బండ్ మీద వెలిగే దీపాలు పచ్చగా, రాజ్‌భవన్ రోడ్‌మీద వెలిగే దీపాలు తెల్లగా కనిపిస్తున్నాయి. అంత ఎత్తునించి కిందకి చూస్తూంటే, ఆ అనుభూతి తాలూకు కొత్తదనం పోయేదాకా ఎవరికయినా తనెంతో శక్తివంతమయిన వ్యక్తి అనే భావన కలుగుతుంది.

'రేపు నేను కొనుక్కునే అపార్ట్‌మెంట్ లోంచి చూస్తే ఇలాగే వుంటుంది దృశ్యం' మనసులో అనుకున్నాడు భీమేశ్వరరావు. ఆయనకి ఎంతో ఆనందం వేసింది. అతిథుల కోసం కేటాయించబడ్డ పడకగది ఆయనకిచ్చారు. మర్నాడు తను చేయవలసిన కార్యక్రమం గురించి ఆలోచిస్తూ నిద్రలోకి జారిపోయ్యాడు ఆయన.

* * *

ఉదయం శ్రీదేవి చేసిన బ్రేక్‌ఫాస్ట్ తిని, పదింటికి అపార్ట్‌మెంట్‌లోంచి బయటికి వచ్చాడు భీమేశ్వరరావు. లిఫ్ట్ కాల్‌బెల్ నొక్కాడు. లిఫ్ట్ వచ్చి ఆగాక అందులోకివెళ్ళి లిఫ్ట్‌బాయ్‌తో చెప్పాడు.

"గ్రౌండ్ ఫ్లోర్"

భీమేశ్వరరావు ఇద్దరు స్నేహితులు పనిచేసే ఆఫీసులకి వెళ్ళి వాళ్ళని కలిసాడు. తర్వాత అపార్ట్‌మెంట్స్ కడుతున్న రెండు కన్‌స్ట్రక్షన్ ఆఫీసులకివెళ్ళి వాటి ధర, ప్లాన్ చూసి సాయంత్రం నాలుగింటికి లకిడికాపూల్‌లోని శ్రీదేవి వాళ్ళుండే 'ప్రపూర్ణ అపార్ట్‌మెంట్స్'కి చేరుకున్నాడు.


లిఫ్ట్ తలుపు మీద 'అవుటాఫ్ ఆర్డర్' అనే బోర్డు అతికించి వుంది. భీమేశ్వరరావు మేడ మెట్లెక్కసాగాడు. మూడంతస్థులు ఎక్కేసరికి ఆయాసం. కాసేపు విశ్రాంతి తేసుకుని మళ్ళీ ఎక్కాడు. మరో రెండతస్థులు ఎక్కాక మళ్ళీ విశ్రాంతి తీసుకోవాల్సివచ్చింది. ఏడో అంతస్థు ఎక్కేసరికి ఆయనకి ఆయాసం అధికంఅయింది.

కాలింగ్‌బెల్ విని తలుపు తెరచిన శ్రీదేవి ఆయాసపడుతున్న ఆయన్ని చూసి అడిగింది.

"లిఫ్ట్‌పాడయిందాండి ?"

"అవును"

ఆస్త్మా పేషెంట్ అయిన భీమేశ్వరరావు తన పెట్టె తెరచి రెండు మాత్రలు వేసుకున్న అరగంటదాకా ఆయాసం తగ్గలేదు.



"లిఫ్ట్ పాడయితే బాగా ఇబ్బందిలావుందే ?" అడిగాడు.

"వెధవ లిఫ్ట్ రోజూ ఓసారయినా పాడవుతుంది. బాగుచేసేదాకా అందరి గతి ఇంతే" చెప్పింది శ్రీదేవి.

"ఏడో అంతస్థులోని అపార్ట్‌మెంట్స్ మొదటి అంతస్థులోనివాటికన్నా చవకనిచెప్పారు ఇందుకే నన్నమాట" నవ్వాడు భీమేశ్వరరావు.

"అవును. ఇది ఆయన పనిచేసే కంపెనీ ఇచ్చిన క్వార్టర్. మాకు వుండటం తప్పదు కాబట్టి వుంటున్నాం. రోజుకోసారయినా మెట్లు ఎక్కుతూంటాం. ఎక్సర్‌సైజ్‌లా భావిస్తాం మేం. అదే జబ్బు చేసిన పెద్దవాళ్ళెవరయినా వుంటే కుర్చీలు మోసేవాళ్ళని కుదుర్చుకోవాల్సిందే" చెప్పి నవ్వింది.

శ్రీదేవి వంటచేస్తూ కబుర్లు చెప్తూంటే, భీమేశ్వరరావు కుర్చీలో కూర్చుని వినసాగాడు.

"మన కింది ఫ్లోర్‌లో క్రితం నెల సరిగ్గా ఇదే రోజు దొంగతనం జరిగింది. చూసారుగా అపార్ట్‌మెంట్స్ అన్నిటికి ఒకటే ప్రవేశద్వారం. ఎవరో మధ్యాహ్నం రెండున్నరకి బెల్‌నొక్కి, ఎలక్ట్రిసిటీ బిల్ తీసుకుని సంతకంచేయమన్నాడు నిజమనుకుని ఆవిడ తలుపు తీసింది. ఆవిడ వయసు అరవై ఏళ్లు. కొడుకులిద్దరు ఆఫీసుల కెళ్ళారు. కూతురు కాలేజీ కెళ్ళింది. ఆ వచ్చిన వాడు ఆవిడ నోట్లో బట్టలుకుక్కి, కట్టేసి ఇంట్లో వున్న ఖరీదైన సామాను, నగానట్రా వూడ్చు కెళ్ళిపోయాడు. సాయంత్రం వాళ్లు తిరిగివచ్చి చూసేదాకా ఆవిడ అలాగే దిక్కులేకుండా పడి వుంది."

"దొరికాడా ?"

"ఊహూ- ఇదే మామూలు ఇళ్ళయితే రోడ్డు మీదకి వుంటాయికాబట్టి అరవచ్చు లేదా ఇంకో గుమ్మంలోంచి పరిగెత్తచ్చు. అపార్ట్‌మెంట్‌లలో వుండే ఇబ్బంది ఇదే. ఒకటే దారి."

"దొంగతనాలు ఎక్కడైనా మామూలే."

"నిజమే. మా ఎదురింట్లో నాల్నెల్ల క్రితం దొంగలుపడ్డారు. తలుపు తాళాన్ని మారుతాళం చెవులగుత్తితో అరగంటసేపు తంటాలుపడి తీసాడు. నేను చూసానుకాని దొంగనుకోలేదు."

"దొంగనుకోలేవా ?"

"ఊహూ. గళ్ళ లుంగీ, బుగ్గమీసాలు, చెంపన గాటు లేవు. ఇస్త్రీ చేసిన ఖరీదైన బట్టల్లో దర్జాగావున్నాడు."

"ఆ ఇంట్లో వుండేవాడు కానప్పుడు అనుమానం రాలేదా ?" ఆశ్చర్యంగా అడిగాడు భీమేశ్వరరావు.


"రాలేదు. అపార్ట్‌మెంట్స్‌లలోని విశేషం ఒకరితో మరొకరు మాట్లాడుకోరు. మనం వుండే ఇళ్ళలో అయితే పక్కింట్లో ఏం జరుగుతుందో, వాళ్ళింటికి ఎవరు వచ్చి వెళుతుంటారో, ఎవరు బంధువులో, ఎవరు స్నేహితులో అన్నీ మనకే కావాలి. అపార్టుమెంట్స్‌లో వుండేవాళ్ళలో ఈ ఆసక్తి వుండదు. స్నేహితుడనుకున్నాను. దొంగని అనుమానం రాలేదు."

"అంటే ఈ సెవెన్త్ ఫ్లోర్‌లో వులడే మిగతా ఏడు అపార్ట్‌మెంట్‌ల లోని ఎవరితోనూ మీకు పరిచయంలేదా ?"

"లేదు. ఒక్కదాంట్లో మాత్రం తెలుగువాళ్ళున్నారు. ఆవిడ నాతో మాట్లాడదు. నేనూ మాట్లాడను. మిగతావాళ్ళు నార్త్ ఇండియన్స్, మళయాళీలు"

వరద

ఉత్తమ్






## పురావస్తువు

ఓ ప్రదేశంలో పురాతన వస్తువుల గురించి త్రవ్వడం మొదలెట్టారు.

ఇంతలో ఓ సూపర్‌వైజర్‌కి ఏదో ఫలకం దొరికింది.

"ఏమిటిది?" ఆతృతగా ప్రశ్నించాడు అధికారి.

"ఆఁ...ఏం లేదండి, ఇదేదో వాగ్దానాల మంత్రి శంకుస్థాపనఫలకం" చెప్పాడు సూపర్‌వైజర్.

—కె. రాధాకిషన్‌రావు (నకిరేకల్)

"అయితే పేరంటం చేసుకుంటే ఎవరిని పిలుస్తావ్ ?"

"స్నేహితులనే. రెండోఫ్లోర్‌లో ఆయన కాలేజీ లెక్చరర్. కూతురితో వుంటున్నారు. రిటరయిపోయారనుకోండి. వాళ్ళని పిలుస్తూంటాం అంతే."

ఆరున్నరకి చీకటిపడుతూండగా సిగరెట్స్ అయిపోతే కొనుక్కొని తెచ్చుకుందామని కిందకి దిగాడు భీమేశ్వరరావు. లిఫ్టు ఇంకాపనిచేయటం లేదు. చాలామంది ఆడవాళ్ళు, మగవాళ్లు నీళ్ళ బిందెలతో మెట్లమీద ఆయనకు ఎదురుపడ్డారు

నాలుగు సిగరెట్‌ప్యాకెట్లు కొనుక్కుని మళ్ళీ ఆయాస పడుతూ మెల్లిగా ఎక్కుతున్న ఆయనని శ్రీదేవి చేతిలో స్టెయిన్‌లెస్ స్టీలు బిందెతో ఎదురుపడింది.

"ఎక్కడికి ?" అడిగాడు

"మంచినీళ్ళు తెచ్చుకోవాలిగా. ఆరునుంచి ఏడున్నరదాకే పంపువచ్చేది."

"పైకిరాదా పంపు ?"

"వస్తుంది. ఓవర్‌హెడ్ టేంక్‌లో నిండుతుంది. అందులోంచి మన అపార్ట్‌మెంట్స్‌లోకి వస్తుంది. బాత్‌రూంలో, వంటగదిలో, లెట్రిన్‌లోని పంపుల్లో వచ్చేనీళ్ళు ఆ టేంక్‌లోవే. తాగడానికి పనికిరానివి. తాగేనీళ్లు ప్రత్యేకంగా తెచ్చుకోవాలి."

"రోజూ ?"

"రోజూ. ఈ టైంలో వుండి తెచ్చుకోకపోతే



## ప్లానింగ్

ఫామిలీ ప్లానింగ్ ఏఏపద్ధతులద్వారా ఎంతమంది ఆచరిస్తున్నారో తెలుసుకుందుకు సర్వే మొదలయింది.

నిరోధ్‌లు ఏఏ వయసువాళ్ళు వాడుతున్నారు?" అని అమ్మే వాళ్ళని ప్రశ్నించారు. అందరి దగ్గర్నుంచీ ఒక సమాధానం వచ్చింది.

"పదేళ్ళ లోపు పిల్లలు, బుడగల కోసం..." అని.

—సి. హెచ్. లక్ష్మీప్రియ (నందిగామ)

టేంక్ నీళ్ళే మర్నాటి దాకా గతి. వాటి రుచే వేరు."

మర్నాడు వుదయానికి లిఫ్ట్ బాగుపడింది. భీమేశ్వరరావు సెక్రటేరియట్ వెళ్ళి స్వంతపనులు కొన్ని చూసుకొని, రెండు జి.ఓ. కాపీలు తీసుకున్నాడు. తర్వాత కొత్తగా కట్టే ఓ అపార్ట్‌మెంట్ కొనడానికి అప్లికేషన్ ఫారం, ప్రాస్పెక్టస్ తీసుకున్నాడు.

లక్‌డీకాపూల్‌లోని ప్రపూర్ణ అపార్ట్‌మెంట్స్ చేరుకున్నాడు. ఆయన భయపడ్డట్టుగా లిఫ్ట్‌తలుపు మీద 'అవుట్ ఆఫ్ ఆర్డర్' బోర్డులేదు.

కాల్‌బెల్ నొక్కాడు. అయిదారు నిముషాల దాకా నొక్కుతూనే వున్నాడు. పైనించి మేడ మెట్లు దిగివచ్చి ఎవరోచెప్పారు భీమేశ్వరరావుతో ఇంగ్లీషులో.

"కిరెంటులేదు."

ఆయన గుండెల్లో రాయిపడింది. చచ్చినట్లు ఏడంతస్థులూ ఎక్కి పైకెళ్ళాడు. కాలింగ్‌బెల్ నొక్కాకగుర్తొచ్చి తలుపుమీదకొట్టాడు. అయిదు నిముషాలైనా తలుపు తెరుచుకోలేదు. తాళం పెట్టి శ్రీదేవి ఎటు వెళ్ళి వుంటుందని వెనక్కి తిరిగాక తలుపు తెరుచుకుంది.

"చాలా సేపట్నుంచి కొడుతున్నారా మామయ్యా? బాల్కనీలో వున్నాను. వినపడలేదు" చెప్పింది నొచ్చుకుంటూ.

"బాల్కనీలో వుంటే వినపడదా?" అడిగాడు భీమేశ్వరరావు.

"ఉహు. చాలాదూరం. మధ్యలో ఆరు గోడలున్నాయిగా !"

"ఈ గదంతా తడిగా వుందేమిటి?"

పిల్లల పనాయిది? అడిగాడు.

"ఉహు. బట్టలారేసాను. మనకి పెరడు లేదుగా. బాల్కనీలో కొన్ని, గదుల్లో కొన్ని ఆరేస్తాను. ఈకాలం ఫర్వాలేదుకాని వర్షాకాలంలో ఆరిచావవు- డిసెంబర్‌లో చలిముదిరితే మరీ ఇబ్బంది."

"మొక్కల సుఖం కూడా లేదుగా?" అడిగాడు.

"లేదు. బాల్కనీలో ఎండతగిలేచోట రెండు గులాబీ కుండీలుతప్ప ఇంకే మొక్కలకి ఆస్కారంలేదు. ప్చ్! గార్డెనింగ్ అంటే ఇష్టం వుండేవాళ్ళకి ఆ సరదా అపార్ట్‌మెంట్స్‌లో తీరదు."

రాత్రి ఏడింటికి వచ్చింది కరెంట్. ఏడున్నరకి మొదలైంది ఆ మ్యూజిక్. పది నిముషాల తర్వాత చిరాగ్గా అడిగాడు భీమేశ్వరరావు అప్పుడే వచ్చిన నరేష్‌ని.

"ఏమిటా సంగీతం?"

"పక్కవాళ్లు సింధీవాళ్లు బాగా డబ్బున్న వ్యాపారస్థులు- తరచు వాళ్ళ పిల్లలు పార్టీలు చేసుకుంటూంటారు. అప్పుడు స్టీరియో రికార్డ్‌లో ఇంగ్లీషు మ్యూజిక్ తప్పనిసరి. నాలుగైదుసార్లు మాకు డిస్టర్బెన్స్‌గా వుందని ఫిర్యాదుచేసాంగాని ఏం చేయలేకపోయాడు మేనేజర్."

"మేనేజర్? వాడెవడు"

"ప్రతీ అపార్ట్‌మెంట్స్ కాంప్లెక్స్‌నీ ఓ సొసైటీ కడుతుంది. అపార్ట్‌మెంట్స్ అన్నీ అమ్ముడయ్యాక అందులో వుండేవాళ్ళ బాగోగులు చూడటానికి సొసైటీ ఆఫీస్ ఒకటి వుంటుంది. ప్రతీనెలా ఆ ఆఫీసుకి ఒకో అపార్ట్‌మెంట్‌వాళ్ళు ఇంతని డబ్బు చెల్లించాలి. మెట్ల మీద, బయట ఇతరచోట్ల వెలిగే దీపాల బిల్లు లిఫ్ట్ మెయిన్‌టనెన్స్, అంటే రెండు షిఫ్ట్‌లలో పనిచేసే ఇద్దరు లిఫ్ట్‌బాయ్‌ల జీతాలు, వాచ్‌మేన్ స్వీపర్స్ జీతాలు, ఇలాంటి సామూహిక ఖర్చులు ఆఫీసు పోగయిన డబ్బులోంచి ఖర్చు చేస్తుంది"

"ఓనెల మీరు వూళ్ళో లేకపోతే అప్పుడు లిఫ్ట్ వుపయోగించరుగా. ఆ నెలలో తగ్గింపు వుంటుందా?"

చిన్నగా నవ్వి చెప్పాడు నరేష్.


"ఉండదు. అయినా మా ఆఫీసు చెల్లిస్తుందా బిల్. ఇందులో వున్న వాళ్ళలో ఎక్కువమంది నాలా ఆఫీసు అద్దె చెల్లించే వాళ్ళు లేదా వ్యాపారస్థులు. రిటయిరయినవాళ్ళెవరు వుండటం లేదు. మెయిన్‌టనెన్స్‌కి ప్రతీనెలా అద్దెలా వంద కట్టి తీరాలి"

మర్నాడు వుదయం కాలింగ్‌బెల్ మోగితే తలుపు తీశాడు భీమేశ్వరరావు.

కూరలవాడు.

బేరం ఆడకుండా ఏమేం ఎంతెంత కావాలో చెప్పి, వాడు చెప్పిన డబ్బు చెల్లించిన శ్రీదేవి

త్వరగా —జయదేవ్



అడగకుండానే ఆయనకి అర్థమైంది. కిందకిదిగి వెళ్ళి మార్కెట్లో కూరలుకొని లిఫ్ట్ లేకపోతే పైకి మోసుకువచ్చే ఓపికలేకపోవడం వల్ల వాడిమాటకి తిరుగులేదు.

లిఫ్ట్ పనిచేయకపోతే ఒకధర ! పనిచేస్తే ఓ ధర ! జీతం వచ్చాక వెచ్చాలు తెచ్చినప్పుడు లిఫ్ట్ లేకపోతే వాటిని ఎలా తెస్తారు ? రిక్షా వాడైతే ఎంతోకొంత తీసుకుని పైకి మోసుకు వస్తాడు. ఆటో డ్రయివర్ అయితే ఆ పని చస్తే చెయ్యడు. బియ్యం మూట భుజాన వేసుకుని, మిగతా పొట్లాలున్న సంచీలని ఎవరూ ఎత్తుకుపోకుండా చూడమని అందరినీ బ్రతిమాలి, ఏడంతస్థులూ పైకెక్కుతున్న నరేష్ ఆయన వ్యూహలో మెదిలాడు.

ఇంటివెనకో, ముందో ఖాళీస్థలంలో ఎగురుతూ, గెంతుతూ ఆడుకునే పిల్లలా వుత్సాహంగా, వుల్లాసంగా లేరు శ్రీదేవి, నరేష్‌ల కొడుకు కూతురు.

డిప్రెస్డ్‌గా కనిపించారు వచ్చినప్పటినించి. కింద ఆటస్థలం అంటూ ప్రత్యేకంగాలేదు. ఎక్కడ ఆడతారు ? ట్రేడ్, మోనోపలిలాంటి ఇళ్ళలో ఆడుకునే ఆటలే వాళ్ళకి ప్రాప్తం. ఆడుకునేందుకు సరయిన తోడులేక పెరిగే వాళ్ళ మనస్థత్వం పెద్దయ్యాక ఎలా వుంటుంది ?

ఆ రాత్రి బాల్కనీలో సిగరెట్ తాగుతూ కింద జంటనగరాలలో వెలిగే దీపాలనిచూస్తూ. చాలాసేపు రకరకాల ఆలోచనలతో కూర్చు న్నాడు భీమేశ్వరరావు.

మాటిమాటికీ సిగరెట్ల కోసం దిగలేక, ఎక్కువ స్టాక్ వుంచుకోవడంతో సిగరెట్లు మామూలుకన్నా, ఆ అపార్ట్‌మెంట్‌కి వచ్చాక ఎక్కువ తాగానని దగ్గుతున్న భీమేశ్వరరావుకి అనిపించింది.

హైదరాబాద్‌లో అక్కడక్కడ కనిపించే ఏడెనిమిది అంతస్థుల, ఎత్తయిన అపార్ట్‌మెంట్ బిల్డింగ్స్‌ని ఇదివరలో హైద్రాబాద్ వచ్చినప్పుడల్లాచూసి 'వాటిల్లో వుండేవాళ్ళు ఎంత అదృష్టవంతులు' అనుకునేవాడు భీమేశ్వరరావు.

మళ్లీ విజయవాడ తిరిగి వెళుతూంటే, రైల్లోంచి కనపడ్డ ఒకటి రెండు అలాంటి బిల్డింగ్స్‌నిచూసి 'చక్కని అనుభవంతో కళ్ళుతెరిచిన నేనెంత అదృష్టవంతుణ్ణి' అనుకున్నాడు భీమేశ్వరరావు.

మర్నాడు వుదయం శ్రీదేవి ఇల్లు వూడుస్తూంటే అపార్ట్‌మెంట్ కొనుగోలు తాలూకు అప్లికేషన్, ప్రాస్పెక్టస్ ముక్కలనిచూసి చిన్నగా నట్టూర్చింది.

(ఆరునెలలు ఏడో అంతస్థులోని ఓఅపార్ట్‌మెంట్‌లో వున్నాక)

-రచయిత



**కూతురు**

"నాకు మళ్ళీ కూతురే పుట్టింది...." విచారంగా అన్నాడు నీలాచలం, శేషాచలంతో.

"అదే మంచిది, ఇటుకూతురూ, అటు అల్లుడూ-ఇద్దరూ మనమీద అభిమానం చూపిస్తారు..." అన్నాడు మిత్రుడు శేషాచలం.

—బి. ఎ. రాజు (ఆముదాలవలస)





ఆథరైజ్‌డ్ డీలర్లు:

M/s. రాజ్‌కమల్స్
జైహింద్ టాకీస్ రోడ్, విజయవాడ-2.
ఫోన్: 63959

★

M/s. స్టీరియో సౌండ్స్
ట్రంక్ రోడ్, నెల్లూరు. ఫోన్: 5428

★

M/s. బిందు ఎంటర్‌ప్రైజెస్
బజార్‌స్ట్రీట్, తిరుపతి

★

M/s. ప్రీతి ఎంపోరియమ్
ద్వారకానగర్, విశాఖపట్టణం ఫోన్: 64038

★

M/s. S.S. ఎంటర్‌ప్రైజెస్
మెయిన్‌రోడ్, రాజమండ్రి. ఫోన్: 5311

★

M/s. సోవినుగో అప్లయన్సెస్
మెయిన్‌రోడ్, కాకినాడ. ఫోన్: 4744

★